TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 58 | శనివారం 25-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం

- విమర్శలు చేసేవారికి అభివృద్ధి తోనే సమాధానం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

**జగిత్యాల అక్టోబరు 24 :**
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పననే తన ప్రధాన?ధ్యేయమని, విమర్శించే వ్యక్తులకు అభివృద్ధితోనే సమాధానం చెబుతానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని తక్కళ్లపల్లి, గుల్లపేట గ్రామాల్లో రూ. 22 లక్షల 20 వేలతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్మశాన వాటికలో 15వ ఫైనాన్స్ నిధులు 40 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ మర్మమతులు, 10 లక్షల సాధారణ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ అనంతారం బ్రిడ్జి నిర్మాణం విషయంలో కేంద్రప్రభుత్వంతోపాటు, ఎంపీ ధర్మపురి అర్వింద్ దృష్టికి తీసుకెళ్లానని త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు.

## మద్యం దుకాణాలకు 95,137 దరఖాస్తులు

### చివరి రోజున స్పందించిన 4,822 మంది.. 27న డ్రా

**హైదరాబాద్, అక్టోబరు 24:** రాష్ట్రంలో 2620 మద్యం షాపులకు 95,137 మంది దరఖాస్తులు దాఖలు చేశారు. చివరి రోజున 4,822 అర్జీలు వచ్చాయి. జిల్లాల వారీగా మద్యం షాపుల దరఖాస్తుదారుల సమక్షంలో ఈ నెల 27న ఉదయం 11 గంటలకు డ్రా తీయనున్నారు. వచ్చిన దరఖాస్తులను జిల్లాల వారీగా పరిశీలిస్తే.. అత్యధికంగా రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్‌లో 29,420 రాగా.. ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 4154 వచ్చాయి. శంషాబాద్‌లో 8536, సరూర్‌నగర్ 7845, మేడ్చల్ 6063, మల్కాజిగిరి 5168, నల్లగొండ 4906, సంగారెడ్డి 4432, ఖమ్మం 4430, కొత్తగూడెం 3922, హైదరాబాద్ 3201, వరంగల్ అర్బన్ 3175, సికింద్రాబాద్‌లో 3022, నిజామాబాద్ 2786, సిద్దిపేట 2782, యాదాద్రి భువనగిరి 2776, సూర్యాపేట 2771, కరీంనగర్ 2730, మహబూబ్‌నగర్ 2487, జగిత్యాల 1966, వరంగల్ రూరల్‌లో 1958, జయంశంకర్ భూపాల్‌పల్లి 1863, వికారాబాద్ 1808, మహబూబాబాద్ 1800, జనగామ 1697, మంచిర్యాల 1712, నాగర్‌కర్నూల్ 1518, పెద్దపల్లి 1507, కామారెడ్డి 1502, రాజన్న సిరిసిల్ల 1381, మెదక్ 1420, నిర్మల్ 991, జోగులాంబ గద్వాల 774, అదిలాబాద్‌లో 771, వనపర్తి 757, కోమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 680 దరఖాస్తులు వచ్చాయి.

# అగ్నికి ఆహుతి...



## కర్నూలు సమీపంలో ఘోర ప్రమాదం

- 19 మంది సజీవ దహనం
- హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న 'వేమూరి కావేరి' బస్సు
- జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొట్టి 200 మీటర్లు అలాగే ఈడ్చుకెళ్లిన డ్రైవర్
- బస్సు కింద ఇరుక్కుపోయిన పల్సర్ బైక్
- పెట్రోల్ ట్యాంకు మూత ఊడి మంటలు
- క్షణాల్లో బస్సుకు వ్యాపించిన అగ్నికీలలు
- సెన్సర్లు పనిచేయక తెరుచుకోని డోర్లు
- బయటికి వచ్చే దారిలేక ఆర్తనాదాలు
- బస్సులోనే మాడిమసైన మృతదేహాలు

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు (నంబర్ DD09 N9490) ఒక బైక్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించడంతో పలువురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉండగా, అత్యవసర ద్వారం పగలగొట్టి 12 మంది బయటపడగలిగారు. వీరిని సమీప ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు కలసి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే బస్సు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్, సిబ్బంది ప్రమాదం తర్వాత అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం, సీఎస్, ఉన్నతాధికారులతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు సాయాన్ని ప్రకటించాలని ఆదేశించారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# జూబ్లీహిల్స్ బరిలో 58 మంది

### నామినేషన్లు ఉపసంహరించుకున్న 23 మంది..
### 4 బ్యాలెట్ యూనిట్లు వినియోగించే అవకాశం



**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. మొత్తం 81 మంది నామినేషన్లు చెల్లుబాటు కాగా.. వారిలో 23 మంది నామినేషన్లు ఉపసంహ రించుకున్నారు. బరిలో ఉన్న వారు, నోటాతో కలిపితే మొత్తం సంఖ్య 59కి చేరనున క్రమంలో నాలుగు బ్యాలెట్ యూనిట్లు వినియోగించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌పై 16 మంది అభ్యర్థుల పేర్లు ఉంటాయని పేర్కొన్నారు. ఒకే కంట్రోల్ యూనిట్‌తో నాలుగు బ్యాలెట్ యూనిట్లు పని చేసే వెసులుబాటు ఉందని, ఓటింగ్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని వెల్లడించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు బ్యాలెట్ యూనిట్లు, ఒక్కో కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రం వినియోగించనున్నారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం.. నాలుగు బ్యాలెట్ యూనిట్లు వినియోగిం చాల్సిన దృష్ట్యా.. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ కొంత ఎక్కువ పరిమాణంలో ఉండనుంది. ఉప ఎన్నికలో భాగంగా 211 మంది 321 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 130 మంది నామినేషన్లు తిరస్కరణకు గురి కాగా.. 81 నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. వీరిలో 23 మంది పోటీ నుంచి తప్పుకొన్నారు. కాగా, స్వతంత్రులు, ఎన్నికల సంఘం గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటయించినట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం పేర్కొన్నారు. కాగా, జీహెచ్ఎంసీ తాజాగా ప్రకటించిన అనుబంధ జాబితా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు ఉన్నట్లు తేలింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 3,85,265 మంది ఓటర్లు ఉంటే.. తాజాగా ఆ సంఖ్య 16,100 మేర పెరిగింది.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- డీసీసీ అధ్యక్షుల ఎంపిక కసరత్తులో పాల్గొనేందుకే.. నెలాఖరుకల్లా కొత్త డీసీసీ అధ్యక్షుల ప్రకటన!
- జూబ్లీహిల్స్‌లో సీఎం ఆకస్మిక పర్యటన
- పార్కు పనుల పరిశీలన.. కూలీలతో మాటామంతీ
- ముఖ్యమంత్రితో కమ్మ సంఘాల సమాఖ్య ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్/జూబ్లీహిల్స్, అక్టోబరు 24 :** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ఉదయం ఢిల్లీకి వెళ్తున్నారు. జిల్లా.. పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకానికి సంబంధించి ఏఐసీసీ కార్యాలయంలో జరిగే తుది కసరత్తులో ఆయన పాల్గొననున్నారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి పాల్గొంటారు. జిల్లా, పట్టణ కాంగ్రెస్ కమిటీలకు అధ్యక్షుల ఎంపికకు సంబంధించి ఇటీవల జిల్లా పర్యటనలు చేసిన ఏఐసీసీ పరిశీలకులు.. వర్గాల వారీగా ఒక్కో కమిటీకి ఆరుగురితో ప్రతిపాదనలను సిద్ధం చేశారు. వాటిపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్న సీఎం రేవంత్, భట్టి, మహేశ్ గౌడ్, మీనాక్షి, ఉత్తమ్.. తమ అభిప్రాయాలు వినిపించనున్నారు. ఈ భేటీలో 39 జిల్లాలతో పాటు పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ఒక కొలిక్కి రానుంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఆమోద ముద్ర తర్వాత ఈ నెలాఖరుకు లేదా నవంబర్ మొదటి వారంలో ప్రకటిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆకస్మికంగా పర్యటించారు. శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కు పనులను పరిశీలించారు. హైదరాబాద్‌లో పలు వివాహాలకు హాజరై వస్తున్న సందర్భంగా మార్గమధ్యలో నిర్మాణంలో ఉన్న పార్కు దగ్గర ఆగి పనులను తనిఖీ చేశారు. అక్కడి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**సీఎంను కలిసిన పంజాబ్ మంత్రులు..**
సీఎం రేవంత్‌ను పంజాబ్ రాష్ట్ర మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురు పురబ్' ఉత్సవానికి హాజరవ్వాలంటూ ఆహ్వానించారు. ఇటు తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య ప్రతినిధులు కూడా సీఎంను కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమ్మ సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కలగర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌ను సన్మానించారు. కమ్మ సామాజికవర్గంలోని పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు రాష్ట్ర కమ్మ సమాఖ్య తరఫున తమ మద్దతు ప్రకటించారు. సినీ నటుడు నారా రోహిత్ సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 30న తన వివాహానికి హాజరవ్వాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాంట్రాక్టర్లకు 100 కోట్లు విడుదల


- 'హ్యామ్'లో 10,547కోట్లతో రోడ్ల నిర్మాణం
- చిన్న కాంట్రాక్టర్లు సైతం పాల్గొనవచ్చని స్పష్టీకరణ
- సీఎం, మంత్రికి బీఏఐ ధన్యవాదాలు



**హైదరాబాద్, అక్టోబరు 24 :** రూ.100కోట్లను శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ.. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తూ, బిల్లుల చెల్లింపులో ఆర్‌అండ్‌బీ శాఖకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మరో రూ.50 కోట్ల బిల్లులను త్వరలో చెల్లిస్తామని కాంట్రాక్టర్లకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రూ.10,547 కోట్లతో హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్)లో 5,566 కిలోమీటర్ల మేర రోడ్లను ఉన్నతీకరించబోతున్నట్టు పేర్కొన్నారు. హ్యామ్ పనుల్లో చిన్న కాంట్రాక్టర్లూ పాల్గొనవచ్చని వివరించారు. బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ రోడ్లు దేశానికి రోల్ మోడల్‌గా మారనున్నాయని, ఆర్ అండ్ బీ మంత్రిగా తాను మాటిస్తున్నానని చెప్పారు. కాగా, బిల్లులకు సంబంధించిన నిధుల విడుదలపై సీఎం రేవంత్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపా?ధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి, తెలంగాణ విభాగం చైర్మన్ సురేందర్ ధన్యవాదాలు తెలిపారు. చిన్న చిన్న పనులు చేసి ఎంతో కాలంగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఏవియేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియామకమైన రోహిత్‌రెడ్డి శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రోహిత్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఏవియేషన్ రంగం అభివృద్ధితో పాటు పలు అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది.

## రండి.. కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం


### ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్టోబరు 24:**
తెలంగాణకు రండి.. కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దామని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం వర్సిటీని సందర్శించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఇక్కడి ప్రముఖ విద్యాసంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్‌ను చేపట్టాలన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## నితీశ్ నేతృత్వంలో ఎన్డీయే రికార్డులు బద్దలు కొడుతుంది

### ఎన్డీయే సీఎం అభ్యర్థిపై సందిగ్ధత తొలగించిన ప్రధాని



**పట్నా, అక్టోబరు 24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం నితీశ్ నేతృత్వంలో ఎన్డీయే గత రికార్డులన్నింటినీ బద్దలు కొడుతుందని ప్రధాని మోదీ చెప్పారు. అభివృద్ధిలో బిహార్ దూసుకుపోతుందని, మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఘన విజయం సాధించబోతుందన్నారు. బిహార్‌లోని బెగుసరాయ్, సమస్తీపూర్ జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న ఆయన ఎన్డీయే సీఎం అభ్యర్థిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించారు. సభకు హాజరైన వారితో సెల్‌ఫోన్ లైట్ ఆన్ చేయించి... ఎన్డీయే పాలనలో కావాల్సినంత వెలుగుండగా విపక్ష మహాగఠ్‌బంధన్ లాంతరు (ఆర్జేడీ ఎన్నికల గుర్తు) అవసరమా అని మోదీ ప్రశ్నించారు. గత 11 ఏళ్లుగా యూపీయే హయాం కంటే మూడింతల ఎక్కువ నిధులు బిహార్‌కు ఇచ్చినట్లు మోదీ చెప్పారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు కీలకమని చెబుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టినప్పుడు ఆర్జేడీ కాంగ్రెస్ అడ్డుకున్నాయని చెప్పారు. అయితే, బిహార్‌లో ఎన్డీయే గెలిచినా నితీశ్‌ను సీఎం చేయరని మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అన్నారు. నితీశ్‌ను మోదీ, షా హైజాక్ చేశారని ఆరోపించారు. దేశంలోని యువత సాధికారత కోసం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను తృటిలో కోల్పోయిన వారికి ప్రైవేటు రంగంలో అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

# పాకిస్థాన్‌కు మరో భారీ షాక్

**- కునార్ నదిపై డ్యామ్ నిర్మాణంతో నీటి సరఫరా నిలిపివేయనున్న ఆఫ్ఘనిస్థాన్**

**- దేశీయ కంపెనీలతోనే వేగంగా పనులు - పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

**కాబూల్/ఇస్లామాబాద్, అక్టోబర్ 24**

ఇప్పటికే భారత్‌తో జల వివాదాలతో సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీల్కైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మౌల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ 'ఎక్స్' వేదికగా తెలిపారు. "భారత్ తర్వాత, ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుంది" అని లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ వ్యాఖ్యానించడం ఈ పరిణామం యొక్క తీవ్రతను తెలియజేస్తుంది.

**పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఈ నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభంలో కూరుకుపోయే అవకాశం ఉంది.

**'జల సార్వభౌమత్వం'పై తాలిబన్ దృష్టి**

2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాలిబన్లు తమ దేశ లిలి"జల



సార్వభౌమత్వం"లిలిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంధన ఉత్పత్తి, సాగునీటి కోసం పొరుగు దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య నీటి పంపకాలపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఈ ఏకపక్ష నిర్ణయాలు ప్రాంతీయంగా తీవ్ర నీటి సంక్షోభానికి దారితీయవచ్చని పాకిస్థాన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది.

**భారత్‌తో స్నేహం.. పాక్‌తో కయ్యం**

వారం రోజుల క్రితమే ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మౌల్వీ ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటించి, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టులు, డ్యామ్‌ల నిర్మాణంపై సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఒకవైపు భారత్ సహాయంతో సల్మా డ్యామ్, షహతూత్ డ్యామ్ ప్రాజెక్టులను చేపడుతూనే, మరోవైపు పాకిస్థాన్‌కు ప్రవహించే నీటిని నియంత్రించాలని తాలిబన్లు నిర్ణయించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# ఇక నుంచి బ్యాంకు ఖాతాకు నలుగురు నామినీలు

## నవంబర్ 1 నుంచి అమలు




**తొవ్వ,ప్రతినిధి, అక్టోబర్ 24:**

బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. కానీ, ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1, 2025 నుంచి అమల్లోకి రానున్నాయి. మన దేశంలోని బ్యాంకుల్లో దాదాపు రూ.67,000 కోట్లకు పైగా డబ్బు ఎవరూ వెనక్కి తీసుకోకుండా అలా ఉండిపోయింది. ఖాతాదారుడు మరణించిన తర్వాత, ఉన్న ఒక్క నామినీ అందుబాటులో లేకపోవడం, లేదా క్లెయిమ్ చేసుకోకపోవడం వల్ల ఇలా జరుగు తోంది. దీంతో కుటుంబ సభ్యులు, డబ్బులు వెనక్కి తీసుకోవడం కోసం పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇవి బ్యాంకు పొదుపు ఖాతా, ఫిక్స్, రికరింగ్ డిపాజిట్ ఖాతాలతో పాటు, లాకర్లకూ వర్తిస్తాయి.

**ఒకేసారి నలుగురి నామినేషన్:**

మీరు మీ ఖాతాకు ఒకేసారి నలుగురిని నామినీలుగా పేర్కొన వచ్చు. అంతేకాదు, ఎవరికి ఎంత వాటా (శాతం) వెళ్లాలి అన్నదీ మీరే నిర్ణయించుకోవచ్చు. ఉదాహరణకు జీవిత భాగస్వామికి 50 శాతం, మిగతాది పిల్లలకు అన్నట్లు పంపకాలు చేయొచ్చు.ఒకరి తర్వాత మరొకరు: నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయొచ్చు. అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, రెండో నామినీకి అర్హత వస్తుంది. వారూ లేకపోతే మూడో వారికి...ఇలా ఒకరి తర్వాత మరొకరికి అవకాశం ఉంటుంది. డిపాజిట్ ఖాతాలకు పైన చెప్పిన రెండు పద్ధతుల్లో మీకు నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడీ వంటి వివరాలూ ఇవ్వాలి. దీనివల్ల అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులభంగా సంప్రదించగలదు.

# ప్రజలకు ఆహ్లాదకర వాతావరణమే లక్ష్యం

**నిర్మాణ స్థలం ఆకస్మిక తనిఖీ**

**జూబ్లీహిల్స్ పెట్ అండ్ ప్లే పార్క్ పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**

**కబ్జా నివారణకు ముఖ్యమంత్రి ఆదేశాలు**

**తొవ్వ ,హైదరాబాద్, అక్టోబర్ 24**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45 లో నిర్మాణంలో ఉన్న జీహెచ్‌ఎంసీ 'పెట్ అండ్ ప్లే పార్క్' పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు వివాహ శుభకార్యాలకు హాజరై తిరిగి వస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి ఆ పార్క్ వద్ద ఆగి, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా జరిగిన ఈ తనిఖీ, స్థానిక యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.

**కబ్జా నివారణకు ముఖ్యమంత్రి ఆదేశాలు**

ఈ పార్క్ నిర్మాణం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైంది. గతంలో ఈ ప్రభుత్వ స్థలం చెత్తా చెదారంతో నిండిపోయి, నిరుపయోగంగా ఉండేది. ముఖ్యంగా, విలువైన ఈ స్థలం కబ్జాకు గురికాకుండా నివారించడానికి, ఆ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడేలా పార్క్ నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడాలనే ఆయన నిబద్ధతకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు.

**తుది దశ పనుల పరిశీలన, సూచనలు**

ప్రస్తుతం పార్క్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి పార్క్‌లో జరుగుతున్న పనులను ఆకస్మికంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. పనుల వేగం, నిర్మాణంలో ఉన్న లోపాల గురించి అధికారులతో చర్చించి, వాటిని త్వరగా పూర్తి చేయడానికి సంబంధించి అవసరమైన పలు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**శ్రమజీవులను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి**



తనిఖీ సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం పనులను మాత్రమే కాకుండా, అక్కడ పనిచేస్తున్న కూలీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. పార్క్‌లో పనిచేస్తున్న కూలీలను దగ్గరకు పిలిచి ఆప్యాయంగా పలకరించారు. కూలీల యోగక్షేమాలు, పని ప్రదేశంలో వారికి లభిస్తున్న సౌకర్యాలను గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు, వారి పట్ల ఉన్న ఆయన మానవీయ కోణాన్ని ప్రదర్శించారు. కూలీలతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పార్క్ నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అడిగారు. అంతేకాకుండా, కూలీల వ్యక్తిగత సమస్యలు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, వేతనాలు, పని ప్రదేశంలో వారికి ఎదురవుతున్న ఇబ్బందుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలకు భరోసా ఇచ్చి, వారి కష్టానికి తగిన ఫలితం దక్కేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ 'పెట్ అండ్ ప్లే పార్క్' నిర్మాణం పూర్తి కావడం ద్వారా జూబ్లీహిల్స్ ప్రాంతంలోని ప్రజలకు మరియు పెంపుడు జంతువుల యజమానులకు ఇది ఒక చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. ప్రభుత్వ స్థలాలను రక్షించి, వాటిని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగానే ఈ ఆకస్మిక తనిఖీ జరిగింది. ఈ చర్యలు పరిపాలనలో జవాబుదారీతనాన్ని, ప్రజలలో ప్రభుత్వ పాలనపై మరింత విశ్వాసాన్ని పెంచుతాయని భావిస్తున్నారు.

# బస్సు ప్రమాదంపై మాజీ సీఎం జగన్ సంతాపం

**అమరావతి, అక్టోబర్ 24**



కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను ఎంతో కలిచి వేసిందని ఆయన తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా పేర్కొన్నారు. కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో 19 మంది సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని వైఎస్ జగన్ తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కావేరీ ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ఓ బైకును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి క్షణాల్లో బస్సు మొత్తానికి విస్తరించాయి. బస్సులో ఉన్న 42 మంది ప్రయాణికులలో, 19 మంది సజీవదహనమయ్యారు. మిగతా ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ ద్వారా బయటపడటంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టగా, గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. అయితే, ప్రమాదం తర్వాత ట్రావెల్స్ బస్సు డ్రైవర్, సిబ్బంది ఘటనా స్థలం నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

# కర్నూలు బస్సు ప్రమాదంపై 16 బృందాలతో దర్యాప్తు

**- హోంమంత్రి వంగలపూడి అనిత**



**అమరావతి, అక్టోబర్ 24**

కర్నూలు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ బస్సు అగ్ని ప్రమాదంపై 16 బృందాలతో సమగ్ర దర్యాప్తు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. "కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై 16 బృందాలతో సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన వెంటనే మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తాం. భవిష్యత్తులో ఇలాంటి ఘోరమైన ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం," అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. బస్సు అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను నిర్ధారించడానికి మరియు బాధ్యులపై చర్యలు తీసుకోవడానికిఈబృందాలు పనిచేస్తున్నాయి.

## కాలిపోయిన కావేరి బస్సును లాగుతూ బోల్తాపడిన క్రేన్.. డ్రైవర్‌కు గాయాలు

**కర్నూలు, అక్టోబర్ 24**



కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపిన కావేరి బస్సు ప్రమాద స్థలంలో మరో ఘటన చోటుచేసుకుంది. కాలిపోయిన బస్సును రోడ్డు పైనుంచి తొలగిస్తుండగా, దానిని లాగుతున్న భారీ క్రేన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో క్రేన్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. బరువు కారణంగా క్రేన్ బోల్తావివరాల్లోకి వెళితే, చిన్నటేకూరు వద్ద దగ్ధమైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును రోడ్డు పక్కకు తరలించేందుకు అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బస్సును క్రేన్‌తో లాగుతుండగా, బరువు కారణంగా క్రేన్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోయి బోల్తాపడిరది. డ్రైవర్‌కు గాయాలు, ఆసుపత్రికి తరలింపుఈ ఘటనలో గాయపడిన డ్రైవర్‌ను అధికారులు వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పోలీసులు ఘటనాస్థలి వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. బోల్తాపడిన క్రేన్‌ను, అలాగే బస్సును అక్కడి నుంచి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**విషాదంపై విషాదం**

గతరాత్రి కావేరి బస్సు ఒక బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఆ ఘోర దుర్ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఇప్పుడు అదే బస్సు శిథిలాలను తొలగిస్తుండగా మరో ప్రమాదం జరగడం స్థానికంగా కలకలం రేపింది.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలు సహించం

**- సరుకుల సరఫరాలో అలసత్వంపై ఆగ్రహం - చిన్నారుల హాజరు 90% లక్ష్యం - మంత్రి సీతక్క హెచ్చరిక**



తొవ్వ హైదరాబాద్, అక్టోబర్ 24

తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరాలో జరుగుతున్న అలసత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఆమె, కొన్ని జిల్లాల్లో పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలమృతం, మురుకులు వంటి వస్తువుల సరఫరా 50 శాతానికి కూడా చేరకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని ఆమె స్పష్టం చేశారు. సరుకుల సరఫరాలో లోపాలు, అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని మంత్రి సీతక్క హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా సరఫరాదారులు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లకు తక్షణమే నోటీసులు జారీ చేసి, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణ పనులు వంటి మౌలిక సౌకర్యాలన్నీ డిసెంబర్ నెలలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 9 గంటల లోపు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. కేంద్రాలు ఆలస్యంగా తెరుచుకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని కూడా ఆమె హెచ్చరించారు.

**చిన్నారుల హాజరు 90% లక్ష్యం**

చిన్నారుల సంరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రస్తుతం చిన్నారుల హాజరు 68% ఉండగా, దాన్ని 90%కు పెంచే లక్ష్యాన్ని ఆమె నిర్దేశించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల కనీసం ఒక కొత్త చిన్నారి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లే స్కూళ్ల స్థాయిలోనే విద్యా నాణ్యత ఉండేలా తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని, ఇందుకోసం జిల్లా అధికారులు ప్రతి నెలా పురోగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.

**పారదర్శకత, బాల్య వివాహాలపై ప్రత్యేక డ్రైవ్**

టేక్ హోమ్ రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ విధానం విజయవంతమైందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం 90 శాతం లబ్ధిదారులు విధానంలో సరుకులు అందుకుంటున్నారని, దీని ద్వారా తెలంగాణ దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని పిలుపునిస్తూ, ప్రతి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గర్భిణుల హాజరు 80%, బాలింతల హాజరు 85% ఉండటం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. వీటితో పాటు, శక్తి సదనాలు, స్టేట్ హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి, వాటి పనితీరును పర్యవేక్షించాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఉప్పల్‌లో పట్టపగలే చైన్ స్నాచింగ్

**దొంగను పట్టుకున్న స్థానికులు**

**- ఉప్పల్ సెవెన్ హిల్స్ కాలనీలో కలకలం**



**హైదరాబాద్, అక్టోబర్ 24 (శుక్రవారం):**

హైదరాబాద్‌లోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. సెవెన్ హిల్స్ కాలనీలో పట్టపగలే ఓ మహిళ మెడలోంచి గొలుసు లాక్కెళ్లేందుకు ప్రయత్నించిన దొంగను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఈ మొత్తం ఘటన సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. వివరాల్లోకి వెళితే, సెవెన్ హిల్స్ కాలనీలో ఓ మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా, ఆమెను వెంబడిరచిన దుండగుడు అదును చూసి మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో తేరుకున్న మహిళ గట్టిగా కేకలు వేసింది.

**దొంగను వెంబడించి పట్టుకున్న స్థానికులు**

మహిళ అరుపులు విన్న వెంటనే అప్రమత్తమైన స్థానికులు, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించారు. పారిపోతున్న దొంగను వెంబడిరచి, కొంత దూరంలోనే అతడిని సాహసోపేతంగా పట్టుకున్నారు. అనంతరం ఆగ్రహంతో అతడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పట్టపగలే ఇలాంటి ఘటనలు జరగడంతో స్థానికులు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ‘విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి’

**తక్షణమే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్**

**పెట్టుబడులు, పాలనా వైఫల్యంపై విమర్శ**

**హైదరాబాద్, అక్టోబర్ 24**

తెలంగాణ మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అయితే, కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయ్యారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. “విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారు,” అని ఆయన విమర్శించారు. జాబులు నింపండి అంటే, జేబులు నింపుకుంటున్నారని, గల్లా పెట్టెలు నింపుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో జీవో 29, జీవో 55 పై తాను అసెంబ్లీలో గట్టిగా మాట్లాడినా, దళిత మంత్రిగా ఉన్న భట్టి కూడా పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు.

**బీఆర్‌ఎస్ హయాంలోనే ఉద్యోగాలు**

లక్షా 64 వేల ప్రభుత్వ ఉద్యోగాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ఇచ్చిందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యి ఉండవచ్చని అంగీకరిస్తూనే, 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించిందీ, నోటిఫికేషన్లు ఇచ్చిందీ, పరీక్ష పెట్టిందీ, ఫిజికల్ టెస్ట్ పెట్టిందీ, ఎంపిక చేసిందీ అంతా బీఆర్‌ఎస్సే అని ఆయన పేర్కొన్నారు. కేవలం నియామక పత్రాలు ఇచ్చి, 60 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

**కేవలం 10 వేల ఉద్యోగాలే భర్తీ**

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల వివరాలను ఆయన ఉదహరించారు. ఇందులో 15,400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్, 9 వేల గురుకులాల ఉద్యోగాలు, 8 వేల గ్రూప్ 4, హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు,



1,300 జూనియర్ లెక్చరర్ 6 వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్లు ఉన్నాయని తెలిపారు. అచ్చంగా కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

**తక్షణమే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్**

వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేస్తోందని హరీశ్‌రావు తెలిపారు. నిరుద్యోగుల కోసం అసెంబ్లీ వేదికగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. మొన్న అసెంబ్లీ పెడితే ముఖ్యమంత్రి పారిపోయారని, ఇప్పుడు అసెంబ్లీ పెట్టడానికి కూడా భయపడుతున్నారని ఆయన విమర్శించారు. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని, అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తామని, ప్రత్యక్ష పోరాటం చేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించిందని, కానీ నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పిందని, దీనివల్ల ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్‌ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నారని ఆయన విమర్శించారు.

# నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతే హత్య కేసులే

**- ప్రైవేట్ ట్రావెల్స్ నిర్లక్ష్యం చేస్తే యజమానులపై హత్య కేసులు**

**- మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర హెచ్చరిక**

**- ఫిట్‌నెస్ నిబంధనల్లో రాజీ లేదు**

**హైదరాబాద్, అక్టోబర్ 24**



ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన ఘోర బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.

**తనిఖీలపై అభ్యంతరాలు తగవు**

రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఆరోపణల కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన అన్నారు. ప్రయాణికుల భద్రత విషయంలో యజమానులు తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# కర్నూల్ ప్రమాదంలో తల్లి,కూతురు మృతి

**బిడ్డ బెంగళూరుకు.. అమ్మ మస్కట్కు వెళ్లదామనుకొని అనంత లోకాలకు**

**మెదక్ జిల్లా శివ్వాయిపల్లిలో విషాదం**



**తొవ్వ మెదక్ ప్రతినిధి :**

కర్నూలు కావేరి బస్సు ప్రమాద దుర్ఘటనలో మెదక్ జిల్లా శివ్వాయిపల్లికి చెందిన తల్లీకూతురు దుర్మరణం పాలయ్యారు . కూతురును బెంగళూరు దింపేసి తల్లి మస్కట్ వెళ్లామనుకుని ట్రావెల్స్ బస్సు ఎక్కారు. కానీ, అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఆ ఇద్దరిని సజీవ దహనం చేసింది. శివ్వాయిపల్లికి చెందిన ఆనంద్ గౌడ్ మస్కట్ లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. ఆయన కూతురు బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజినీర్ పని చేస్తోం ది. కుమారుడు శ్రీవల్లభ్ గౌడ్ అలహాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. అయితే, ఆనంద్ గౌడ్ తన భార్య సుధారాణితో కలిసి అప్పుడప్పుడు ఇండియాకు వచ్చి పోతుంటారు. ఇటీవల పాపన్నపేటలో ఉన్న తల్లిదండ్రుల ఇంటికి పిల్లలతో కలిసి వచ్చారు. రెండు రోజుల క్రితం ఆనంద్ గౌడ్, వల్లభ గౌడ్ వెళ్లిపోగా నిన్న సాయంత్రం సంధ్యారాణి, చందనలు నగరంలోని చింతల్ నుంచి ప్రైవేట్ బస్సులో బెంగళూరుకు బయల్దే రారు. కూతురు చందన (23)ను బెంగుళూరులో దింపేసి అక్కడ నుంచి మస్కట్ వెళ్లేందుకు సం ధ్యారాణి (43) ప్లాన్ చేసింది. కానీ, తెల్లవారుజామున అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఇద్దరిని బలిగొంది. దీంతో శివ్వాయిపల్లిలో తీవ్ర విషాదం విషాదం అలుముకుంది.

# ఫిల్మ్ ఛాంబర్‌లో ఎన్నికల లొల్లి!

తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్! తెలుగు సినిమారంగంలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం, వాటి తరఫున ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు ఏర్పడిన సంస్థ. తెలుగు సినిమా ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న తరుణంలో చాంబర్‌లో జరుగుతున్న వ్యవహారాలు సభ్యులను ఇబ్బంది పెడుతున్నాయి. చాంబర్‌కు ఎన్నికలు జరగకుండా చూడటానికి ఒక వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవర్గం ఎన్నికలు జరిపి సంస్కరణలు చేపట్టాలని పట్టుదలగా ఉంది. రెండు వర్గాల పంచాయితీ ప్రభుత్వం వద్దకు చేరింది. ప్రస్తుత పాలక మండలి ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయించాలని చూస్తోందని, దీని వెనక అనేక వ్యాపార, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని రెండోవర్గం ఆరోపణ. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బైలాస్ ప్రకారం ప్రతి రెండేళ్లకు ఒకసారి ఎన్నికలు జరగాలి. ఈ ఎన్నికల్లో స్టూడియో, ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ రంగాలకు చెందిన సభ్యులు పాల్గొంటారు. వారంతా కలిసి రెండేళ్లకు కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకుంటారు. అధ్యక్షుడి పదవీకాలం మాత్రం ఏడాదే ఉంటుంది. ఒకో ఏడాది ఒకో రంగానికి అధ్యక్షుడిగా అవకాశం ఇస్తారు.

# జన నాయక్ కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని మోదీ భేటీ



**తొవ్వ డెస్క్ న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :**
భారత రత్న, జన నాయక్ కర్పూరీ ఠాకూర్ జయంతి సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కర్పూరీ ఠాకూర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులతో గడిపిన సమయం తనకు మరువలేనిదని ట్వీట్ చేశారు. “భారత రత్న జననాయక్ కర్పూరీ ఠాకూర్ జీ సమాజంలోని వెనుకబడిన మరియు అణగారిన వర్గాల బలమైన గళంగా ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను కలుసుకునే అవకాశం నాకు అవిస్మరణీయంగా ఉంటుంది,” అని ప్రధాని తన అధికారిక ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన కర్పూరీ ఠాకూర్, తన జీవితాన్ని సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. ఆయన పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు. ముఖ్యంగా వెనుకబడిన కులాలు, బడుగు బలహీన వర్గాల విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘భారత రత్న’ను ప్రకటించింది.



ప్రధానమంత్రి మోదీ కర్పూరీ ఠాకూర్ కుటుంబ సభ్యులతో భేటీ అయిన సందర్భంగా, వారికి పుష్పగుచ్ఛం అందించి, కొంత సమయం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను కూడా ప్రధాని తన ట్వీట్‌లో పంచుకున్నారు. ఈ చిత్రాలలో ప్రధాని మోదీ, కర్పూరీ ఠాకూర్ కుమారుడు మరియు కుటుంబంలోని ఇతర సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ చేపట్టిన ఈ చర్య, కర్పూరీ ఠాకూర్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, సామాజిక న్యాయం పట్ల తమ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించింది. కర్పూరీ ఠాకూర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

# ప్రముఖ యాడ్ గురు పీయూష్ పాండే కన్నుమూత

## - భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (శుక్రవారం):**
భారతీయ అడ్వర్టైజింగ్ రంగానికి దిగ్గజంగా పేరుగాంచిన శ్రీ పీయూష్ పాండే మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. యాడ్ ఏజెన్సీ ‘ఓగిల్వీ’ మాజీ ఛైర్మన్, ప్రముఖ సృజనకారుడైన పీయూష్ పాండే 70 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆయన మరణంపై ప్రధాని మోదీ ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్) వేదికగా స్పందించారు. “శ్రీ పీయూష్ పాండే జీ ఆయన సృజనాత్మకతకు ఎంతో ఆరాధించబడ్డారు. అడ్వర్టైజింగ్ మరియు కమ్యూనికేషన్స్ ప్రపంచానికి ఆయన చేసిన సేవలు అపారమైనవి. సంవత్సరాలుగా ఆయనతో నాకున్న పరిచయాలను నేను ఎంతో ఆప్యాయంగా గుర్తుచేసుకుంటాను. ఆయన మరణం నన్ను కలచివేసింది. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి,” అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

**భారతీయ అడ్వర్టైజింగ్‌కు ‘వాయిస్’ ఇచ్చిన పీయూష్ పాండే**
కర్ణాటక రంజీ ట్రోఫీ క్రీడాకారుడిగా, టీ టేస్టర్‌గా జీవితాన్ని ప్రారంభించిన పీయూష్ పాండే, అడ్వర్టైజింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టి ఓ చరిత్ర సృష్టించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఓగిల్వీ ఇండియాకు నాయకత్వం వహించిన ఆయన, భారతీయ భాషలు, సంస్కృతి, హాస్యాన్ని వాణిజ్య ప్రకటనలకు పరిచయం చేశారు. ‘ఫెవికాల్ కా మజ్బూత్ జోడ్’, ‘కెడ్‌బరీ: కుచ్ ఖాస్ హై’, ‘ఏషియన్ పెయింట్స్: హర్ ఘర్ కుచ్ కెహతా హై’ వంటి అద్భుతమైన, ప్రజల మనసుల్లో నిలిచిపోయే ప్రచారాలను ఆయన రూపొందించారు.

**ప్రముఖుల సంతాపం**
‘పద్మ శ్రీ’ అవార్డు గ్రహీత అయిన పీయూష్ పాండే మరణం పట్ల రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులు తమ సంతాపం తెలిపారు. ఫెవికాల్ వంటి బ్రాండ్‌లకు ఆయన అందించిన సృజనాత్మకత కేవలం అడ్వర్టైజింగ్ మాత్రమే కాదని, అది భారతీయ సామాజిక-సాంస్కృతిక జీవితంలో ఒక భాగమైందని పలువురు గుర్తుచేసుకున్నారు. పీయూష్ పాండే సేవలు భారతీయ కమ్యూనికేషన్ రంగానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని వారు కొనియాడారు.

# హైదరాబాద్-బెంగళూరు హైవే ప్రమాదంపై రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి

**తొవ్వ న్యూఢిల్లీ అక్టోబర్ 24:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై బస్సులో అగ్ని ప్రమాదం జరిగి పలువురు అమాయక ప్రయాణికులు మరణించడంపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనపై ఆయన తన ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందిస్తూ, ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వ రవాణా వ్యవస్థపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. “ఆంధ్రప్రదేశ్ (కర్నూలు)లోని హైదరాబాద్-బెంగళూరు హైవేపై బస్సులో జరిగిన అగ్నిప్రమాదంలో అమాయక ప్రజలు మృతి చెందడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను” అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**ప్రశ్నార్థకంగా మారిన రవాణా భద్రత**
దేశంలో తరచుగా జరుగుతున్న ఇటువంటి ప్రమాదాలు మన ప్రజా రవాణా భద్రతా వ్యవస్థలపై తీవ్ర ప్రశ్నార్థకాలను సృష్టిస్తున్నాయని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రయాణికుల భద్రతే అత్యంత ముఖ్యమని నొక్కి చెబుతూ, వాహనాల నిర్వహణ బాధ్యతతో పాటు, ఇటువంటి ప్రమాదాలపై తక్షణమే



జవాబుదారీతనం కచ్చితంగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో నిన్న రాత్రి హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఈ ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. బస్సు ఒక కల్వర్టును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.500కే గ్యాస్ సిలిండర్

## - మహిళలకు తేజస్వి యాదవ్ ఆకర్షణీయమైన హామీ

## - మోదీ ‘జంగల్ రాజ్’ ఆరోపణలకు ప్రతివిమర్శ

**సిమ్రీ భక్తియార్‌పూర్, అక్టోబర్ 24**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకున్న వేళ, మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని, తాము అధికారంలోకి వస్తే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.500కే అందిస్తామని సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు వృద్ధాప్య పెన్షన్‌ను నెలకు రూ.1,500కు పెంచుతామని మరో కీలక హామీ ఇచ్చారు. సిమ్రీ భక్తియార్‌పూర్‌లో ఈరోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో తేజస్వి యాదవ్ ప్రసంగిస్తూ, తమ ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటుందని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, జీవికా దీదీలను పర్మినెంట్ చేసి నెలకు రూ.30,000 జీతం ఇస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ ‘జంగల్ రాజ్’ అంటూ చేసిన ఆరోపణలకు తేజస్వి గట్టిగా బదులిచ్చారు. “నితీశ్ కుమార్ ప్రభుత్వంలో 55 కుంభకోణాలు జరిగాయని గతంలో స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. మరి వాటిపై ఏం చర్యలు తీసుకున్నారు?” అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బీహార్‌లోని అవినీతిపరులైన నేతలను కాపాడుతోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నేరాల రేటు అధికంగా ఉందని తేజస్వి యాదవ్ ధ్వజమెత్తారు. “నేను అర్ధ సత్యాలు, అబద్ధాలు చెప్పను. నేను చేసేదే చెబుతానని మీ అందరికీ తెలుసు. ఇండియా కూటమి ఎన్నికల్లో గెలిస్తే, తేజస్వి యాదవ్ ప్రజల ముఖ్యమంత్రి అవుతారు. బీహార్‌లో అవినీతి రహిత, సురక్షితమైన ప్రభుత్వాన్ని అందిస్తాను” అని ఆయన స్పష్టం చేశారు.



**కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి**
ఇటీవలే తేజస్వి యాదవ్ ను మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించారు. దీంతో కూటమిలో ఐక్యత నెలకొని, ఎన్నికల ప్రచారంలో ఆయన మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మహిళలు, యువత, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని ఆయన ఇస్తున్న హామీలు బీహార్ ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.

# కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి





**హైదరాబాద్, అక్టోబర్ 24**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు మరణించడంపై ఆయన సంతాపం తెలిపారు. మరణించిన కుటుంబాలకు ఆయన తన తీవ్ర సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం తమ అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడిరచింది. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమై, ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం, అవసరమైన సహాయ చర్యలు తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ అధికారులకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర అధికారులను ఆయన ఆదేశించారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు డీజీపీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన, సహాయక చర్యల కోసం తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన మరియు గాయపడిన ప్రయాణికులలో తెలంగాణకు చెందిన వారు ఉన్నారేమో తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకున్నారు.

# వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య



**తొవ్వ హనుమకొండ, అక్టోబర్ 24**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వనం శ్రీ వర్షిని ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈరోజు ఉదయం పాఠశాలలోని డార్మెంటరీ గదిలో ఆమె ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిరది. మృతి చెందిన విద్యార్థిని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు పాఠశాలకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని శ్రీ వర్షిని దీపావళి సెలవుల అనంతరం ఈరోజే పాఠశాలకు తిరిగి వచ్చిందని సమాచారం. పాఠశాలకు వచ్చిన తర్వాత ఆమె ఉపాధ్యాయురాలి ఫోన్ నుండి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, తనను వెంటనే ఇంటికి తీసుకెళ్లాలని మొరపెట్టుకుందని తోటి విద్యార్థులు తెలిపారు. తల్లిదండ్రులు వస్తున్నామని చెప్పినా, ఇంతలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా మరియు విద్యార్థుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలే కారణమా, లేక పాఠశాలలో ఏదైనా ఒత్తిడి ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థిని తల్లిదండ్రులు మరియు బంధువులకు సమాచారం అందించగా, వారు పాఠశాల వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది. విద్యా సంస్థలు విద్యార్థులకు మెరుగైన మానసిక మద్దతును అందించాల్సిన అవసరం ఉంది. ఆత్మహత్య ఆలోచనలు ఉన్నవారు లేదా మానసిక ఒత్తిడిలో ఉన్నవారు ఎవరైనా ఉంటే, తక్షణమే నిపుణుల సహాయం పొందాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం కోసం 1800-599-0019 (కిరణ్ హెల్ప్‌లైన్) లేదా 104 (ఆసరా హెల్ప్‌లైన్) నెంబర్లను సంప్రదించవచ్చు.

# ఆరో తరగతి విద్యార్థిపై తొమ్మిదో తరగతి విద్యార్థుల లైంగిక దాడి

**నిర్మల్ జిల్లాలోని మస్కాపుర్ బీసీ సంక్షేమ హాస్టల్‌లో ఘటన**

**ఖానాపూర్, అక్టోబరు 24:** ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిపై తొమ్మిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు లైంగిక దాడికి పాల్పడ్డారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపుర్ బీసీ విద్యార్థి వసతి గృహంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మస్కాపుర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కొందరు విద్యార్థులు స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహంలో ఉంటున్నారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఆరో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఈ నెల 21వ తేదీన అర్ధరాత్రినిద్రలేపి వసతిగృహం పక్కకు తీసుకెళ్లారు. అక్కడ ఆ విద్యార్థిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. విషయాన్ని బాధిత విద్యార్థి తన కుటుంబసభ్యులకు తెలుపగా వారు విద్యార్థిని పాఠశాల నుంచి టీసీ తీసుకుని, హాస్టల్ ఖాళీ చేయించి తీసుకెళ్లారు.



# ఇంతకు మించిన వార్త లేదా?

అగ్ర కథానాయిక తాప్సీ తన వైవాహిక జీవితం గురించి ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడలేదు. గతకొంతకాలంగా మీడియాకు కాస్త దూరంగా ఉంటూ సినిమాల మీదనే దృష్టి పెడుతున్నదీ భామ. 2023లో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. విరామ సమయాల్లో తన అత్తామామలను కలిసేందుకు డెన్మార్క్ వెళ్లివస్తుంటుంది తాప్సీ. ఈ నేపథ్యంలో ఆమె డెన్మార్క్‌కు మకాం మార్చిందని, కేవలం షూటింగ్ సమయాల్లోనే ముంబయికి వస్తున్నదని కొన్ని ఆంగ్ల పత్రికల్లో కథనాలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది తాప్సీ. తాను డెన్మార్క్‌కు షిఫ్ట్ అయినట్లు ఓ ఆంగ్లపత్రిక రాసిన వార్తను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ సెటైరికల్‌గా రియాక్ట్ అయింది. ‘ఈ పత్రిక వారికి ఇంతకు మించిన సెన్సేషనల్ వార్త దొరకలేదు కావొచ్చు. ఏదైనా వార్త రాసేముందు కొంచెం పరిశోధన చేయండి. మీకో విషయం చెప్పాలి%ౌ% ముంబయిలోని ఈ చల్లటి వాతావరణంలో దోశ తింటూ నేను ఈ వార్తను చదువుతున్నా’ అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేసింది. ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో గాంధారి, ఓ లడ్‌కీ హై కహాన్ చిత్రాల్లో నటిస్తున్నది.

# నాకో బ్యాడ్ హాబిట్ ఉంది!



దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఏం చేసినా సంచలనమే. ‘అర్జున్ రెడ్డి’ ‘యానిమల్’ చిత్రాలతో ఫిల్మ్‌మేకింగ్, స్టోరీ ప్రజెంటేషన్ పరంగా కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ప్రభాస్‌తో ‘స్పిరిట్’ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రాల సంగతులతో పాటు కొత్త పోస్టర్స్ అభిమానుల్ని అలరించాయి. సౌండ్‌స్టోరీ పేరుతో ‘స్పిరిట్’ చిత్రానికి సంబంధించిన ఓ ఆడియో క్లిప్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కేవలం సంభాషణల ద్వారానే కథాంశం గురించి బేసిక్ డిటేయిల్స్ అందించే ప్రయత్నం చేశారు. ప్రభాస్, ప్రకాష్‌రాజ్ మధ్య చోటుచేసుకునే ఇంటెన్స్ డైలాగ్ వార్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఆడియో క్లిప్‌లోని సంభాషణలను బట్టి ఈ సినిమాలో ప్రభాస్ ఐపీఎస్ ఆఫీసర్ అని అర్థమవుతున్నది. అయితే ప్రవర్తన సరిగ్గా లేదనే కారణంతో రిమాండ్ ఖైదీగా జైలుకి వెళ్తాడు. అక్కడ సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రకాష్‌రాజ్..ప్రభాస్‌ని ఖైదీ డ్రెస్‌ను ధరించమని ఆదేశిస్తాడు. అందుకు తిరస్కరించిన ప్రభాస్ ‘డియర్ సూపరింటెండెంట్ సార్.. చిన్నప్పటి నుంచి నాకో చెడ్డ అలవాటు ఉంది. రైట్ ఫ్రమ్ మై చైల్డ్‌వుడ్.. ఐ హ్యావ్ ఏ బ్యాడ్ హాబిట్’ అని చెప్పడం హైలైట్‌గా నిలిచింది. ఈ డైలాగ్‌ని బట్టి ప్రభాస్ క్యారెక్టర్ ధిక్కార స్వభావంతో ఉండబోతున్నదని అర్థమవుతున్నది. సినిమా గ్లింప్స్‌ని ఆడియో ద్వారా తెలియజేయడం ఇదే ప్రథమమని.. సరికొత్త ప్రయోగమిదని అంటున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి కథానాయికగా నటిస్తున్నది. ఈ పాన్ ఇండియా చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.

# శ్రీలంకలో ‘పెద్ది’ సందడి



రామ్‌చరణ్ తాజా చిత్రం ‘పెద్ది’ ఫస్ట్ గ్లింప్స్‌తోనే సినీ ప్రేమికుల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ మేకోవర్, ఆయన రగ్గడ్ లుక్స్ అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశాయి. ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం శ్రీలంకకు పయనమైంది. అక్కడ ఓ పాటతో పాటు కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఆటకూలీగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీకపూర్ సందడి చేయనుంది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# శక్తిశాలినిగా సైయారా భామ

‘సైయారా’తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి యువప్రేక్షకుల హృదయాల్ని దోచుకుంది నాజూకు అందాల సోయగం అనీత్ పడ్డా. ఈ సినిమాలో ఆమె అందం, అభినయానికి అందరూ ఫిదా అయ్యారు. ప్రస్తుతం ఈ భామకు బాలీవుడ్‌లో భారీ అవకాశాలొస్తున్నాయి. తాజాగా ఈ సొగసరి మాడాక్ ఫిల్మ్స్‌లోని హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగం కాబోతున్నది. ఇప్పటికే ఈ ప్రొడక్షన్ హౌస్ స్త్రీ, రూహీ, భేడియా,థామా వంటి హారర్ కామెడీ చిత్రాలతో హిందీ చిత్రసీమలో ప్రత్యేకతను చాటుకుంటున్నది. మాడాక్ ఫిల్మ్స్ నిర్మించనున్న తదుపరి చిత్రం ‘శక్తిశాలిని’లో అనీత్ పడ్డా టైటిల్ రోల్‌ని పోషించనుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. ‘సైయారా’ వంటి హృద్యమైన ప్రేమకథా చిత్రం తర్వాత అనీత్ పడ్డా ప్రతిష్టాత్మక హారర్ ఫ్రాంఛైజీలో ఛాన్స్ దక్కించుకోవడం ఆమె కెరీర్‌లో కీలకమైన మలుపు అని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలంటున్నాయి. తొలుత ఈ చిత్రంలో కియారా అద్వాణీని నాయికగా అనుకున్నారు. డేట్స్ సమస్య వల్ల ఆమె అందుబాటులో లేకపోవడంతో చివరకు బాలీవుడ్ లేటెస్ట్ యూత్ సెన్సేషన్ అనీత్ పడ్డాను ఖరారు చేసింది చిత్రబృందం.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# అట్టహాసంగా ప్రారంభమైన జి.పి.వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

## -బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి-పాలడుగు భాస్కర్

తొవ్వ, గార్ల అక్టోబర్ 24బీ




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటితంగా కార్మికుల కు గొడ్డలి పెట్టు అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభల సందర్భంగా గార్ల మండల కేంద్రంలో ఎవిఆర్ ఫంక్షన్ హాల్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యారా పాండు అధ్యక్షతన శుక్రవారం నాడు నిర్వహించిన బహిరంగ సభలో భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ విధానాలను అనుసరిస్తూ సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే కార్మికుల పని గంటలను పెంచారనీ అన్నారు.రాష్ట్రంలో ఎన్నో అశా లతో అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం జి.పి కార్మికులకు ఉద్యోగ భద్రతా కల్పించాలని, కారోబార్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు,ఉపాధ్యాక్షులు ఎస్.రమా,పాలడుగు భాస్కర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య లు మాట్లాడుతూ జి.పి.కార్మికులకు 26 వేల రూపాయలు వేతనాలు అందించాలని,సంక్షేమ పథకాలు అందించడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,అర్హత అనుభవం ఉన్న జి.పి కార్మికులను జి.పి.వో లుగా నియమించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో యూనియన్ అధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ముందుగా స్దానిక సిఐటియు రాష్ట్ర కార్యాలయం నుండి ఎవిఆర్ ఫంక్షన్ హాల్ వరకు పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం యూనియన్ జెండాను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ్యారా పాండు ఆవిష్కరించారు. బహిరంగ సభ ప్రాంగణంలో సీనియర్ నాయకులు అమరజీవి బూడిద అరుణ్ గౌడ్ చిత్ర పటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నాయకులు వంగూరి రాములు, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు అలవాల రామకృష్ణ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష్య,కార్యదర్శులు కుంట ఉపేందర్,ఆకుల రాజు,కుమ్మరి కుంట్ల నాగన్న, యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పి రెడ్డి,ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి,యూనియన్ మండల అధ్యక్షులు పిడమర్తి దాస్,కార్యదర్శి దస్తాగిరి,వివిధ జిల్లా లకు చెందిన నాయకులు,ఆఫీస్ బేరర్స్,రాష్ట్ర నలుమూలల నుండి జి.పి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థులను ఆదుకోవడమే "మాస్ సంస్థ' లక్ష్యం

### సంస్థ ప్రతినిధులు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్, డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్

### ఎంబిబిఎస్ సీటు సాధించిన జెల్ల అక్షయ్ కుమార్ కు సంస్థ ఆర్థిక సహాయం అందజేత

తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 24



నిరుపేద మాదిగ విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా మహా ఆదిసేవాసమితి(మాస్) సంస్థ కృషి చేస్తుందని సంస్థ ప్రతినిధులు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్, డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్ లు స్పష్టం చేశారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన జెల్ల అనిల్ కుమార్, శిరీష దంపతుల పుత్రుడు జెల్లా అక్షయ్ కుమార్ఇటీవలే నిట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు పొందారు. ఈ క్రమంలో పేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో మాస్ సంస్థను ఆశ్రయించడంతో సంస్థ ప్రతినిధులు సమగ్ర వివరాలను తెలుసుకొని శుక్రవారం ఆయన స్వగ్రామమైన బ్రాహ్మణ కొత్తపల్లికి చేరుకొని అతని తల్లిదండ్రుల సమక్షంలో సంస్థ ప్రతినిధులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో, కూలి పనులు చేస్తూ ఎంబీబీఎస్ సీటు చదివించడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని చదివించిన అక్షయ్ కుమార్ తల్లిదండ్రులను అభినందించారు. అదేవిధంగా నిరుపేద మాదిగలకు ఆర్థిక తోడ్పాటును అందించడంతోపాటు వారికి తగినంత ప్రోత్సాహాన్ని అందించడమే లక్ష్యంగా మాస్ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఎక్కడైనా ఎవరైనా ప్రోత్సాహం పొందగోరేవారు తమ సమాచారాన్ని సంస్థ ప్రతినిధులకు తెలియజేసినట్లయితే తగు విచారణ జరిపి వారికి ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. మట్టిలో మాణిక్యం లాగా ఎదుగుతున్న విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. తల్లిదండ్రులు తమ ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా విద్యను అందిస్తే భవిష్యత్ తరాలు అందరికీ బాసటగా నిలుస్తాయన్నారు. అక్షయ్ కుమార్ ఎంబిబిఎస్ ను పూర్తిచేసుకుని మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు తగు సమాచార నిమిత్తమై క్రింది నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు ఫోన్ నెంబర్లు9010730380,9959697682.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఏఈఓ మంగళంపల్లి భరత్ చంద్ర సామాజిక కార్యకర్త రాయిశెట్టి యాకేందర్. కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు.

మహబూబాబాద్,తోవ్వ,అక్టోబర్ 24.




శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారనీ పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ శుక్రవారం తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ములుగులో జరిగిన అండర్ 17 బాలురు విభాగంలో కరాటే నందు షేక్ హసనైన్ నవంబర్ నెలలో గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యాడు.అండర్ 14 బాలికల విభాగంలో ఎ.మనశ్రీ నిజామాబాద్ లో జరిగిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది.అలాగే మహబూబాబాద్ మండల స్థాయిలో జరిగిన కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.ఈ పోటీల్లో ప్రణీత శ్రీ, కార్తీక రెడ్డి, ఆశ్రిత, వర్షిత్ మౌర్య, విశాల్, రుష్మిత ఖో ఖో, కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ అన్నారు.విద్యార్థులను పాఠశాల సిబ్బందిని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు.అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ- ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్లు పార్వతి, గౌతమి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఈటి యాకయ్య, డీన్ నరేష్, సిబ్యాచ్ ఇన్చార్జ్ మల్లేశం,ఏవో సుధాకర్,జోనల్ పిఈటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో టేకు కలప పట్టుకొని,సెటిల్మెంట్ జరిగి వదిలేసినట్లు ఆరోపణలు....?

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 24.

ఏజెన్సీ మండలంలో పంది పంపుల అటవీ ప్రాంతం నుండి అక్రమంగా టేకు కలపను ట్రాక్టర్లో బాడి లెవల్లో డబుల్ కాట్ మంచాలు,,,?దివాన్ కాట్ లు తరలిస్తూ...? గత మూడు రోజుల క్రితం తరలిస్తూ కొంతమంది ఫారెస్ట్ అధికారులు,కొన్ని ప్రధాన పత్రికల విలేకరులు కలిసి సెటిల్మెంట్ చేసి,లక్ష యాభై వేల రూపాయలు చేతులు మారి,టేకు కలప రవాణా చేసిన ట్రాక్టరును వదిలి పెట్టినట్లు ఆరోపణలు వెల్లు వేత్తుతున్నాయి...? అక్రమ కలప రవాణా వ్యాపారులతో,అటవీ పోడుకు సహకరించే వారితో ఫారెస్ట్ అధికారులు లోపాయికారి ఒప్పందాలు చేసుకొని,బినామీలను పెట్టుకొని వారి ఫోన్ పే ల ద్వారా గత కొన్ని నెలలుగా క్యాష్ గా చేతులు మారుతున్నట్లు మండలంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వెలువడుతున్నాయి.దీనిపై మండలంలో పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.టేకు కలప పట్టుకొని దానిని విడిచి పెట్టిన అధికారులు ఎవరు...?అక్రమ పోడు చేసే వారు ఎవరు...? ఈ తంతు ఎన్ని రోజులుగా జరుగుతుంది..? అనే విషయాలు ఇతర విషయాలు ఫారెస్ట్ నిఘా అధికారులు ఎంక్వయిరీ చేస్తే గాని బయ్యారం ఫారెస్ట్ రేంజ్ లో ఏమి జరుగుతుందో అసలు విషయం తెలిసే అవకాశం ఉందని పలువురికి చేర్చనీయాంశంగా మారింది దీనిపై బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల ను శుక్రవారం వివరణ కోరగా టేకు కలప పట్టుకున్న మాట అవాస్తమని,గత మూడు రోజుల క్రితం ఎవరి టాక్టర్ ను ఆపి మా సిబ్బంది సెటిల్మెంట్ చేసుకోలేదని,అది అవాస్తవం అన్నారు.గురువారం కలప పట్టుకున్నామని,దానిపై కేసు నమోదు చేసి డిపోకు తరలించనున్నట్లు తెలిపారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం నాయకులు



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 24

రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామానికి చెందిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్ వివాహ వేడుకలు చౌటుప్పల్ ఏంఎస్ రెడ్డి గార్డెన్ లో జరగగా, వేడుకలకు హాజరై నూతన వధూవరులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాపోలు నర్సింహా,ఫజల్ బేగ్,తాళ్లపల్లి సత్తిరెడ్డి పోషబోయిన మల్లేష్,మహేందర్, ఆకవరపు సాయి,రాములు తదితరులు పాల్గొన్నారు. .

## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ అక్టోబర్ 24

రామన్నపేట మండల పరిధిలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు జంగిలి నరసింహ కుమారుడి వివాహము శివం గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌరెల కాపరుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు, నాయకులు నల్ల సైదులు, లింగయ్య ,స్వామి ,రాజు, శేఖర్ తదితరులు

## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 24

వలిగొండ మండల పరిధిలోమొగిలి పాక గ్రామానికి చెందిన మచ్చ నాగ స్వామి అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి శుక్రవారం ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత 5000/-రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో , మొగిలి పాక బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి రమేష్, బిక్షపతి, మచ్చ స్వామి, మచ్చ రమేష్, మచ్చ బిక్షపతి, కృష్ణ, శంకర్, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళా వేదిక తెలంగాణ మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గజం ఉమా సత్య

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 24



మంచి ఆలోచనలకూ, మృదు భావాలకూ ప్రతిరూపమైన కవయిత్రి గజం ఉమా సత్య తన మనోచైతన్యం అనే పుస్తకంతో పాఠక మనసులను మెల్లగా మేల్కొలిపిన సాహిత్య స్వరరాగం.అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆమె నియామకం కావడం ఆనందంగా వున్నదని శ్రీశ్రీ కళా వేదిక సభ్యులు తెలిపారు.ఆమె రచనల్లో మనసు తడిసి ముద్దవుతుంది.ఆలోచన ఆవిష్కృతమవుతుంది.స్త్రీ స్వాభిమానం సుగంధమవుతుంది.ఇప్పుడు కళారత్న కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, సాహిత్యయజ్ఞంలో ఒక సుందర అక్షరదీపం వెలిగినట్టే అని,మహిళాభ్యుదయానికి తన కలంతో వెలుగు పంచే సౌమ్యురాలు ఉమా సత్య అని,ఆమె ఎంపిక సాహిత్య లోకానికే గర్వకారణం, ప్రేరణకారణం అని,ఉమా సత్య సాహిత్య యాత్ర మరింత విస్తరించాలని,మరిన్ని మనోచైతన్యాలు పుట్టాలని,మహిళా శక్తి గా సాహిత్య ప్రతిధ్వనులు మరింత గంభీరంగా మారాలని శ్రీశ్రీ కళావేదిక సభ్యులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్.



బయ్యారం,తొవ్వ,అక్టోబర్ 24.
బయ్యారం పోలీస్?స్టేషన్?లో కేజీబివి పాఠశాల విద్యార్థినిలకు శుక్రవారం ఓపెన్?హౌస్? కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థినిలకు స్టేషన్?లో నిర్వహించే కార్యకలాపాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబివి పాఠశాల విద్యార్థినిలు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ తిరుపతి విద్యార్థినిలకు పోలీసుల విధులు,ఆయుధాల పనితీరు, స్టేషన్ రికార్డులు,నిర్వహణ, రిసెప్షన్ వ్యవస్థ, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు తదితర అంశాలపై వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ సందర్శన ద్వారా విద్యార్థులకు పోలీసుల రోజువారీ విధులు, భద్రతా చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం, తదితర అంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. అలాగే డయల్ 100, షీ టీమ్, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు బందోబస్తు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుభి, ఏఎస్ఐ శ్రీనివాస్ రావు,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కనక తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హయత్ నగర్ పరిధిలో మూడు రోజుల్లో ముగ్గురు స్నేహితుల ఆత్మహత్య





**తొవ్వ : 24 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి**
**హైదరాబాద్ హయత్ నగర్ పరిధిలో మూడు రోజుల్లో ముగ్గురు స్నేహితుల ఆత్మహత్య**వివరాల్లోకి వెళితే వరుస ఆత్మహత్యల నేపథ్యంలో అనుమానాలు వ్యక్తమవుతుండడంతో దర్యాప్తు చేస్తున్న పోలీసులు. హైదరాబాద్ %-% హయత్ నగర్ పరిధిలోని కోహెడ గ్రామంలో వరుసగా మూడు రోజుల్లో ఆత్మహత్య చేసుకున్న ముగ్గురు స్నేహితులు. ఈ నెల 21వ తేదీన కడుపు నొప్పి భరించలేక, మందులు వాడిన తగ్గకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న గ్యార వైష్ణవి(18) అనే యువతి. మరుసటి రోజు(అక్టోబర్ 22) తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఆమె స్నేహితుడు సతాలి రాకేష్(21) అనే యువకుడు. అనంతరం 23వ తేదీన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన వారిద్దరి స్నేహితురాలు బుడ్డ శ్రీజ(18) అనే యువతి. వరుసగా మూడు రోజుల్లో ముగ్గురు స్నేహితులు ఆత్మహత్య చేసుకోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# పాఠశాలలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలి...

## తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ.. ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి కి వినతి



తొవ్వ ,ప్రతినిధి , అక్టోబర్ 24:
తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ..ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లి, జమండ్లపల్లి, రామన్నపేట కాలనీ, పత్తిపాక లలో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని, హనుమంతుని గూడెం, బ్రహ్మంగారి తాండలలోని ప్రాథమిక పాఠశాలల భవనాల అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాలని, మహబూబాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం లోను, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు( ప్రజా వ్యవహారాలు) వెం నరేందర్ రెడ్డి రాష్ట్ర సమగ్ర శిక్ష అదనపు డైరెక్టర్ ల కు విజ్ఞాపన పత్రం సమర్పించారు ఈ సందర్భంగా %భూ జోూజ% నాయకులు మాట్లాడుతూ .గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పాఠశాలలను అభివృద్ధి చేయాలని, మన ఊరు-మన బడి పథకం లో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన పనులకు నిదులు మంజూరు చేసి, మిగిలిన పనులు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని, ప్రహరీ గోడలు లేని పాఠశాల స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నందున ఆ పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించాలని కోరడనైది. ఈ కార్యక్రమం లో టిపి జేఏసీ స్టేట్ కో కన్వీనర్ మైస శ్రీనివాసులు, బాధ్యులు కె . భోగేశ్వర్, ఎండి మహబూబ్ అలీ, ఎస్ దర్మేంద్ర గారలు పాల్గొన్నారు..



# సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణి



**తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 24**
లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మేచరాజుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షాభ్యాసం పటిష్టం చేసి ఫలితాలు మెరుగయ్యేలా ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివెల్ టి కోఆర్డినేటర్ లయన్ శారద, లయన్స్ క్లబ్ సేవా తరుణి సభ్యురాలు లయన్ ఉమా రెడ్డి, లయన్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు జరిత, హరి సింగ్, రమేష్,మధుకర్, చంద్రయ్య,పీఈటి శ్రీను, సేవా తరుణి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వస్త్రాలంకరణ వేడుకలకు హాజరైన మాజీ ఎంపీ మాలోత్ కవిత



**తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 24** మండలంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు భారస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అనంతరంమండల కేంద్రంలోని అమూల్య గార్డెన్లో నమస్తే తెలంగాణ దినపత్రిక విలేఖరి మస్నాపురి సుధాకర్ దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ, కుమారుడి పంచ కట్టు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు. నూతన వస్త్రాలను అందించి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని. ఉన్నత చదువులు చదువుకొని సమున్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జిల్లా నేత, మునిగల వీడు మాజీ సర్పంచ్ నల్లని నవీన్ రావు, నల్లని ప్రవీణ్ రావు, స్వర్ణం రఘు యాదవ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, వివిధ శాఖల ఉద్యోగులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి వార్షిక ఫీజు ఖరారు

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 24:** మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజును ఈనెల 30వ తారీఖు నుంచి నవంబర్ 13 తారీకు వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్ఎన్ దక్షిణామూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 50 రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 29 వరకు అలాగే 200 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 2వ తారీఖు నుంచి 11 వ తారీకు వరకు, 500 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 15వ తారీకు నుంచి 29వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు పదో తరగతి చదువుతున్న విద్యార్థుల చేత ఫీజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఏసీజీ మందుల శ్రీరాములు (9849761012 ) చరవాణి ద్వారా సంప్రదించాలని తెలిపారు.




# బిజెపి జిల్లా నేత పర్నే ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్



**తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 24**
మండలంలోని మేషరాశి పల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పర్నే ప్రభాకర్ రెడ్డి సతీమణి రమాదేవి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని శుక్రవారం ఆయన స్వగృహానికి చేరుకొని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య స్థితిగతులను, ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం అవసరమయ్యే ఖర్చులను కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే విధంగా కృషి చేస్తానన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో బిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుగులోతు మదన్ లాల్, చీకటి మహేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రాచాయాకిరెడ్డి, బాదావత్ సురేష్ నాయక్, జాటోత్ యుగంధర్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు కోటగిరి మురళి గౌడ్, ఆయా గ్రామాల నేతలు మోహన్ రావు, కోటగిరి అశోక్, జిలకర యాకయ్య, కోటగిరి గుంశావళి, బాదావత్ నవీన్, వంగాల రామచంద్ర, తోపాటు జిల్లా, మండల నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ తో సమావేశమైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

తొవ్వ ,హనంకొండ , అక్టోబర్ 23:
వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజాప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి,

## నకిలీ విత్తనాలు అంటగడితే పీడీ యాక్ట్ తప్పదు,

## యాసంగి పంటకు సరిపోను కాంప్లెక్స్ ఎరువులు సిద్ధంగా ఉంచాలి,

## జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల,తాసిల్దార్ విజయ,

తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 24,



యాసంగి పంటకు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాపులను ఆమె తాసిల్దార్ విజయతో కలిసి తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు నిర్వాహకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్నకు నకిలీ విత్తనాలు అంటగడితే పీడియాక్ట్ తప్పదని ఆమె హెచ్చరించారు. నకిలీ మందులు నకిలీ విత్తనాలు దొరికితే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయో మందులు ఎవరూ కూడా అమ్మకూడదని ఆమె ఆదేశించారు. విత్తనాల కొన్న ప్రతి రైతు అడిగి మరీ బిల్లులు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు నష్టపోతారని అన్నారు. ఫెర్టిలైజర్ షాప్ ముందు స్టాక్ బోర్డులు కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, విత్తనాలు కంపెనీ పేర్లు స్టాక్ బోర్డు మీద ఉండాలని సూచించారు. వర్షాకాలం పంట కొనుగోలు కేంద్రాలు ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారు. ఎప్పుడు నిర్వహిస్తారు అని ఐకెపి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐకెపి సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించే విధంగా ఇప్పటినుంచి మిల్లులు వాటి వివరాలు తెలుసుకొని ఉండాలని ఆమె తెలిపారు. వరి పొలాలు పూర్తిగా పరిపక్వానికి వచ్చిన తర్వాతనే కోసి ధాన్యాన్ని ఆరబెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అప్పుడే ధాన్యానికి రేటు ఉంటుందని అన్నారు. తేమ లేని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నెల్లూరి రవికుమార్. లక్ష్మీ రడ్డి. ఏపిఎం దుర్గారావు. ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే,

## త్వరగా కోలుకొని ఫీల్డ్ లోకి రావాలి,

## వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీకు రెండు ఇల్లు ఇస్తా,

## మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్,



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 24,

మహబూబాద్ జిల్లా లీడర్ దినపత్రిక జిల్లా స్టాపర్ బేతమల్ల సహదేవ్ ఇటీవల ద్విచక్ర వాహనంపై రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ పరామర్శించారు. శుక్రవారం మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బేతమల్ల సహదేవ్ ను, జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తో కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేకుండా ఇన్నాళ్ళ నుంచి ఎట్లా ఉంటున్నావయ్యా. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే నీకు రెండు ఇండ్లు ఇస్తున్న నిర్మాణం చేసుకుందువుగాని అని అన్నారు. త్వరగా కోలుకో నీ వృత్తిలో నీవు విజయాలు సాధించాలి నిబద్ధతగా ఉండాలి అని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు వెలుతురు ఉండగానే త్వరగా ఇల్లు చేరుకోవాలి అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్వి జిల్లా నాయకులు గుగులోతు రవి నాయక్. పోరెడ్డి రాంరెడ్డి. పోతుగంటి వెంకన్న. యాలాద్రి. వంగాల ఆచారి. తదితరులు ఉన్నారు.

# ఆరుట్లలో రౌండ్ టేబుల్ సమావేశం 42 రిజర్వేషన్ అమలు కావాలని

తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పోరాటాలపురిటిగడ్డఆరుట్లగ్రామంలో ఊపందుకున్న బిసి 42 శాతం రిజర్వేషన్,అమలు ఉద్యమం ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్స మావేశం ఏర్పాటు చేశారు . ముందుగా అంబేద్కర్, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీ42 శాతం రిజర్వేషన్,అమలు కావాలి అంటే తెలంగాణ





రాష్ట్రఎంపీలుఅందరూరాజీనామా చేసిబిసి42శాతంరిజర్వేషన్ఉద్యమానికి మద్దతు తెలపాలి అన్నారు ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపిటిసి చీరాలరమేష్,కాంగ్రెస్,పార్టీ,మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, న్యాయవాదిమంకుమురళి,మాజీ కోఆప్షన్,సభ్యులుమహమ్మద్,యూసుఫ్,అలీ,ఎండిసలాం,బీసీనాయకులు మాడుగులకృష్ణ గౌడ్,గుడిమల్ల చంద్రయ్యముదిరాజ్,పంబాల బుగ్గ రాములు,చిందం రఘుపతి,అంతటి రాజుగౌడ్, మాధగోని జంగయ్య గౌడ్,ప్రజాగళం దామెర భూపాల్,ఆనంగల్లపరమేశ్,చిందంజంగయ్య,ఎస్సీసెల్ ,నాయకుడు ఊదారి నరసింహ ఎస్టీ సెల్ ,నాయకుడు మెగావత్,లక్ష్మణ్,నాయక్,రైతుసంఘంనాయకుడుచిందంశ్రీశైలం,దాసరమోని మారయ్య ముదిరాజ్,నుకం వెంకటేష్,ముదిరాజ్,తవిటి యాదయ్యముదిరాజ్,దాసమోని ప్రవీణ్,ముదిరాజ్,వివిధపార్టీలనాయకులుకులసంఘాలనాయకులుతదితరులుపాల్గొన్నారు

# అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం..

## అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం..

## వర్షాకాలంలో నీరు నిల్వకుండా చాలా ప్రాంతాలు మెరుగు,.ఒకే రోజు 4.07 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,మేయర్

తొవ్వ ,హన్మకొండ , అక్టోబర్ 24:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 57 వ డివిజన్ మరియు 59 డివిజన్ లలో సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైనేజీ నిర్మాణం మరియు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

# బొజ్జన్నపేట గ్రామ పరిధిలో పంటలతో పాటు

## పంటల నమోదు ను పరిశీలించిన

## జిల్లా వ్యవసాయ అధికారి యం. విజయ నిర్మల



తొవ్వ, నర్సింహులపేట, అక్టోబర్. 24:


మండలంలోని, బొజ్జన పేట మరియు భీమ్లా తండా గ్రామంలోని పంట పొలాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పరిశీలించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంటల వివరాలను బొజ్జన్నపేట రెవెన్యూ గ్రామాల్లో తనిఖీ చేశారు. అక్కడున్న రైతులకి ప్రస్తుతం పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. కళ్యాణి మరియు సంబంధిత రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

యాదాద్రి జిల్లా :రామన్నపేట :తోవ్వ ప్రతినిధి అక్టోబర్ 24 :




రామన్నపేట మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా, దొంగతనంగా ఇసుకను డంపు చేసి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రామన్నపేట పొలిసువారు తుమ్మలగూడెం గ్రామా శివారులో ఉన్న మూల గుట్ట దగ్గర కు వెళ్లి తనిఖీ నిర్వహించారు. డంపు చేసిన ఇసుకను లారీ లో నింపు తుండగా పోలీసులు పట్టుకున్నారు. లారీ డ్రైవర్ పేరు షేక్ అమిద్ తండ్రి: జానీ, వృత్తి: లారీ డ్రైవర్ నివాసం జైకేసారం గ్రామం చౌటుప్పల్ మండలం, అని లారీ ఓనర్ అయిన అడ్ల ముకేష్ తండ్రి వెంకటయ్య గ్రామం జైకేసారం గ్రామం అని పోలీసులు తెలిపారు. ఎటువంటి అనుమతుల లేకుండా మూసి వాగు నుండి ఇసుకను తరలించి డంపు చేసి లారీ లో నింపుకొని హైదరాబాద్ కు తరలిస్తున్నామని చెప్పగా అట్టి లారీని పొలిసు స్టేషన్ కు తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని,ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు.



గారితో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు.నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనులను చేస్తున్నామని ప్రతి డివిజన్ లో అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రానున్న రోజుల్లో డివిజన్ ల పర్యటన చేయనున్న తరుణంలో ప్రతి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



## బిజేపి జిల్లాఅధ్యక్షడు వల్లభు వెంకటేశ్వర్లుని పరామర్శించిన

### జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్




తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 24 : కేసముద్రం టౌన్ కు చెందిన బిజేపి మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షడు వల్లభు వెంకటేశ్వర్లు మాతృమూర్తి శ్రీమతి వల్లభు లక్ష్మి ఈ నెల 15 న మృతి చెందడడంతో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం వల్లభు వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి వారి తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, మండల ఉపాధ్యక్షురాలు నగరబోయినచంద్రకళ సీనియర్ నాయకులూ మల్యాల రాములు,జాటోత్ నరేష్,జాతోత్ రమేష్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను బాధితుడికి అందించిన పోలీసులు

### - పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు




తొవ్వ,గార్ల అక్టోబర్ 24బీ గార్ల మండల అంబేద్కర్ నగర్ నివాసి కాగితపు ఎల్లయ్య ఈ నెల 5వ తేదీన తన ఫోన్ అంబేద్కర్ నగర్ చర్చి దగ్గర పోయిందని గార్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన ఫోన్‌ను గుర్తించి శుక్రవారం నాడు బాధితునికి ఎస్సై ఎస్ కె రియాజ్ పాషా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత



**తొవ్వ,కేసముద్రం, అక్టోబర్ 24:** కేసముద్రం మండలంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థానిక లక్ష్మి ఐరన్ షాప్ యజమాని కరివేదుల కృష్ణా రెడ్డి 20 వేల విలువైన 8 ఫ్యాన్లు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు.ప్రిన్సిపాల్ డా. డి. రాజు మాట్లాడుతూ కళాశాలకు విలువైన ఫ్యాన్లు అందచేసిన వ్యాపారావేత్త కృష్ణా రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ స్థానికులు కూడా ఆదర్శంగా తీసుకొని కళాశాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నలుగురు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్







**తొవ్వ అక్టోబర్ 24 సంస్థాన్ నారాయణపూర్:** మునుగోడు నియోజకవర్గం లో ఎంబిబిఎస్ సీటును సాధించిన విద్యార్థులకు పై చదువులకు ఆటంకం జరగకూడదని ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పిల్పల్ పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర మధుశ్రీ, మర్రిగూడ మండలానికి చెందిన ఈదగిరి, కొండమల్లేపల్లి కి చెందిన అందుగుల తేజశ్రీ, అందుగుల ప్రవళిక, ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇంకా వాళ్ళ పై చదువులకు కూడా ఆదుకుంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఈఎల్వి భాస్కర్ పౌండేషన్ డైరెక్టర్ అశోక్ గ్రామ ప్రజలు ఫౌండేషన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన హుస్సేన్ నాయక్..



**తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 24 :** మహబూబాబాద్ జిల్లా పర్యటనలలో భాగంగా శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని అధికారులతో కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులతో స్వయంగా మాట్లాడి విద్యార్థులు



ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలాస్ ఐఏఎస్ కి ఫోన్ ద్వారా వీలైనంత త్వరగా కస్తూర్బా విద్యాలయంలో ఉన్న సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమారి, ఎమ్మార్వో జి. వివేక్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో సంతానం కూతురే పుట్టిందని..చిన్నారితో సహా తల్లి ఆత్మహత్య

### మంచిర్యాల జిల్లాలో విషాదం



**తొవ్వ ,ప్రతినిధి , అక్టోబర్ 23:** రెండో సంతానంలోను కూతురే పుట్టిందని మానసిక వేధనతో కన్న బిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మ హత్య చేసుకుంది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సె గొల్ల పెల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం . రేండ్లగూడ గ్రామానికి చెందిన చెటుపల్లిశ్రవణ్ జగిత్యాల జిల్లా సారంగపూర్ చెందిన స్పందన (24)తో నాలుగేళ్ల క్రితం వివాహం అయింది. వారికి తొలి సంతానం కూతురు పుట్టింది. ఇటీవల రెండో సంతానం కూడా అమ్మాయే పుట్టిందని స్పందన కుంగిపోయి పలుమా ర్లు తాను చనిపోతానని చెప్పేది. ఇవాళ చిన్న కూతురు వేద శ్రీ(9 నెలలు)కి అన్నం తినిపిస్తూ పాపను తీసుకుని వ్యవసాయ బావిలో దూకింది. గంటసేపటి నుంచి స్పందన కనిపించకపోయే సరికి కుటుంబ సభ్యులు పరిసరాలు వెతి కారు. అనుమానంతో బావిలో చూడగా మృతదేహమై కని పించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సె అనూష ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి తల్లి భూదారపు ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన


### కేసముద్రం ముజ్జు షేక్



తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 24: హైదరాబాద్ లోనిజూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కేసముద్రం యూత్ కాంగ్రెస్ నాయకుడు ముజ్జు షేక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేసముద్రం మండల పరిస్థితులపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై వివరించినట్లు ఈసందర్భంగా ముజ్జు తెలిపారు.

## ముదిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

### మాజీ ఎంపీ కవిత



**తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 24:** ఇటీవల ఆకాల మరణం చెందిన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి, రాష్ట్ర యువ నాయకులు ముదిరెడ్డి శ్రావణ్ రెడ్డి నానమ్మ కీర్తిశేషులు ముదిరెడ్డి నరసమ్మ ఇటీవల మరణించగా విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత శుక్రవారం స్వగృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పత్రిక ప్రకటన

### Change of Name

I am KOTHA PAPIREDDY S/o. KOTHA MALLAREDDY H. No: 3-83 , Ramannagudem( village), Narsimhulapet (mandal),Mahabubabad (dist.)Telangana, Pin: 506324 have changed my name from KOTHA PADIREDDY S/o KOTHA MALLAREDDY to KOTHA PAPIREDDY (New name) s/o KOTHA MALLAREDDY for all future purposes.

# అనుమతి సిట్టింగ్ కే...

# మార్చింది స్లీపర్ క్లాస్...

## బస్సు ప్రమాదంలో కావేరి ట్రావెల్స్ డొల్లతనం

## గూగుల్లో వరెస్ట్ రివ్యూస్...

## నెట్టింట్లో ట్రావెల్స్ పై ఘోరమైన కామెంట్లు



**కర్నూలు** సమీపంలో అగ్నిప్రమాదానికి గురై పూర్తి గా దగ్ధమైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు లూప్ హోల్స్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రయా ణికుల సేఫ్టీకి తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా బస్సును డిజైన్ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మరో విషయం బట్టబయలైంది. సీటింగ్కు పర్మిషన్ తీసుకున్న బస్సును స్లీపర్గా మార్చి నడిపి స్తున్నట్లు తేలింది. డయ్యూ డామన్ లో రిజిస్ట్రేషన్ మార్చింది కావేరి ట్రావెల్స్ యాజమాన్యం. 2018లో తెలంగాణలో బస్సును రిజిస్ట్రేషన్ చేయించిన యజమాని.. 2023లో ఎన్వోసీతో డయ్యూడామన్ మరోసారి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తర్వాత స్లీపర్ కోచ్గా మార్చారు. ఇలా నిబంధనలన్నీ గాలి కొదిలేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని విమర్శలు వస్తున్నాయి. యాజమా న్యం తప్పిదానికి 20 మంది ప్రాణాలు అగ్నికి ఆహుతై మాంసపు ముద్దలుగా మిగిలారని, ఈ ఘటనపై ట్రావెల్స్ యాజమాన్యం ఇప్పటివరకూ స్పందించకపోవడంపై మృతుల, క్షతగాత్రుల కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కావేరి ట్రావెల్స్ బస్సులో వెలికితీసిన 19 మృతదే హాలకు స్పాట్లోనే వైద్యులు డీఎన్ఏ టెస్టు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఈ రిపోర్టు ఆధారంగా మృతదేహాలను వారి బంధువులకు అప్పగిస్తామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 12 మందికి వైద్యం అందించామని తెలిపారు. 8 మందిస్వల్ప గాయాలైనట్లు చెప్పారు. ప్రాథమిక చికిత్స అనంతరం 8 మందిని డిశ్చార్జి చేశామన్నారు. ప్రస్తుతం నలుగురికి వైద్యం అందిస్తున్నా మన్నారు. ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

### మార్చింది స్లీపర్..!

### ప్రాణాలతో ప్రైవేట్ ట్రావెల్స్ చెలగాటం

అయిన బస్సు ఆలిండియా పర్మిట్ తీసుకుంది. ఒడి శాలోని రాయగడ ఆర్టీవో ఆఫీసులో బస్సుకు ఆల్ట్రేషన్, ఫిట్నెస్ జరిగాయి. అయితే, అధికారులు సీటింగ్ కే పర్మిషన్ జారీ చేశారు. కానీ, నిబంధనలకు డయ్యూ డామన్ రిజిస్ట్రేషన్తో విరుద్ధంగా 43 సీట్లతో బస్సును ఏసీ స్లీపర్

ఆలిండియా పర్మిట్ ్న ఒడిశాలోని ఆర్టీవో ఆఫీసులో ఆల్టేషన్, ఫిట్నెస్ టెస్ట్ ్న బయటపడుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ లూప్ హోల్స్




### గూగుల్లో వరెస్ట్ రివ్యూస్

కావేరీ ట్రావెల్స్కు గూగుల్ తో దారుణమైన రేటింగ్ ఉంది. ఈ ప్రమాదం తర్వాత ఈ ట్రావెల్స్ రేటింగ్స్ను నెట్టింట కొందరు సెర్చ్ చేస్తున్నారు. ఈ క్రమంలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఆ ట్రావెల్స్కు మరీ దారుణంగా 1.9 స్టార్ రేటింగ్ ఉం ది. ఏసీ స్లీపర్ బస్సుల్లో ప్రయాణించిన వారైతే శాప నార్థాలు పెడుతూ రివ్యూలు రాశారు. టైమ్ పంక్చువాలిటీ ఉండదని, బస్సు అరైవల్ సమయానికంటే రెండు, 3 గంటలు ఆలస్యంగా వస్తారని పేర్కొన్నారు. ఎందుకు లేట్ అవుతుందని కాల్స్ చేస్తే రెస్పాండ్ అవ్వరని, కస్టమర్ సర్వీస్ కు కంప్లయింట్ చేయాల న్నా రెస్పాన్స్ ఇవ్వరని వాపోయారు. 577 రివ్యూలు ఉండగా చాలా మంది ఈ ట్రావెల్స్ లాంటి వరెస్ట్ ట్రావెల్స్ను తామెప్పుడూ చూడలేదని చెప్పుకొచ్చారు.



## ఒకే కుటుంభంలో 4 గురు మృతి



**తొవ్వ ,హైదరాబాద్ ,అక్టోబర్ 24:** ఆంధ్రప్రదేశ్?లోని కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం ఒకే కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ఘటనలో నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం గొల్లవారిపల్లి గ్రామాలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించడం అందరినీ కలచివేసింది. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లుగా బంధువులు వివరించారు. ఈ ప్రమాద ఘటనలో గొల్ల రమేశ్ (35), అనూష (30), మన్విత (10), మనీశ్ (12) మృతి చెందినట్లుగా తెలిపారు. సమాచారమందుకున్న బంధువులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై వైఎస్ షర్మిల దిగ్భ్రాంతి

### – ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్

అమరావతి, అక్టోబర్ 24 (శుక్రవారం):

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఘోర అగ్ని ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత విచారకరమని ఆమె పేర్కొన్నారు. వైఎస్ షర్మిల తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందిస్తూ, "కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ట్రావెల్ బస్సు ఘోర ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాద సమయంలో బస్సులోనే చాలామంది ప్రయాణికులు సజీవదహనం అవ్వడం అత్యంత విచారకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా" అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని పలు విషయాలపై విజ్ఞప్తి చేశారు. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి, మృతుల సంఖ్య పెరగకుండా చూడాలని కోరారు. అలాగే, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఇలాంటి ఘోర ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## కర్నూలు జిల్లా బస్సు ప్రమాదం

### – మృతి చెందిన బైకర్ తల్లి చెప్పిన విషయాలివే

కర్నూలు, అక్టోబరు 24 (శుక్రవారం):



కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ఏసీ స్లీపర్ ట్రావెల్స్ బస్సును ఒక బైక్ ఢీకొట్టడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు మరియు ఒక బైకర్ మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన బైక్ నడిపిన వ్యక్తిని కర్నూలు పట్టణంలోని ప్రజానగర్కు చెందిన శివశంకర్గా గుర్తించారు. శివశంకర్ మృతిచెందాడన్న సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్తాడని తెలిపారు. గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని, శుక్రవారం తెల్లవారుజామున పనికోసం వెళ్లాడని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. "పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడ"ని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.



శివశంకర్ సోదరుడు మాట్లాడుతూ, శివశంకర్ గ్రానైట్ పనులతో పాటు పెయింటింగ్ పనులకి కూడా రోజువారీ కూలిగా వెళ్లేవాడని చెప్పాడు. శివశంకర్ గ్రానైట్ యజమాని కూడా స్పందిస్తూ, శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి తన పల్సర్ బైక్ పైనే వస్తుంటాడని, ప్రమాద సమయంలో వినియోగించింది కూడా అదే బైక్ అయి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలు కాగా, వారికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.